వనం..మనం.. మనఊరి కోసం
RNI/APTEL/26/A3829
ప్రభ మనం
TELUGU DAILY తెలుగు డైలీ
Gmail: prabhamanam@gmail.com

విలేకరులు కావలెను.
WANTED... WANTED...
ఆంధ్ర, తెలంగాణ నుండి వెలువడుతున్న తెలుగు జాతీయ దినపత్రిక ప్రభ మనం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జులు, సీసీ ఇంచార్జులు మరియు మండల విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్: వి. లింగమూర్తి
9000367833, 8074937223

కర్నూలు : ఎడిటర్ - వడ్డే లింగమూర్తి | సంపుటి : 1 సంచిక : 91 | పేజీలు : 4 వెల రూ./-4 | email: prabhamanam@gmail.com | గురువారం 20-08-2026

# ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య
# 27 సార్లు పొడిచారు

- నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడి
- జల్సాలు, డబ్బు కోసమే ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసుల వెల్లడి
- గతంలో మందలించడంతో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్న నిందితుడు
- 70 సీసీ కెమెరాలు పరిశీలించి ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేసిన పోలీసులు
- నిందితుల నుంచి రూ. 1.54 లక్షల నగదు, ఐఫోన్ స్వాధీనం




నల్గొండ జిల్లాలో సంచలనం సృష్టించిన స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. విలాసాలకు అలవాటు పడిన ఇద్దరు మైనర్ విద్యార్థులే ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు పోలీసులు నిర్ధారించారు. నిందితుల్లో ఒకరు ఆమెను ఏకంగా 27 సార్లు కత్తితో పొడిచి అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ కేసు వివరాలను వెల్లడించారు. - మిగతా 2 లో

# భారీ చిత్రాలకు కొత్త రూల్
## తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు




- టికెట్ ధరల పెంపుపై తెలంగాణ ప్రభుత్వం కొత్త జీవో
- పెంచిన టికెట్ వసూళ్లలో 20% సంక్షేమానికి కేటాయింపు
- టీజీఎఫ్‌డీసీ, సినీ కార్మికుల ఫెడరేషన్‌కు ఈ మొత్తం
- నిర్మాతలు ఎగ్జిబిటర్ల నుంచి వసూలు చేయాలని ఆదేశం
- 'పెద్ది', 'రాజాసాబ్' వంటి భారీ చిత్రాలకు ఈ నిబంధన వర్తింపు

భారీ బడ్జెట్ సినిమాల టికెట్ ధరల పెంపు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. - మిగతా 2 లో




## సీఎం రేవంత్‌పై
## కొండా సుష్మిత సంచలన వ్యాఖ్యలు

- పరకాల టికెట్‌పై రేవంత్‌ను ప్రశ్నించిన కొండా సుష్మిత
- రేవూరికి టికెట్ ఎలా ఖరారు చేస్తారని నిలదీత
- టికెట్లను అధిష్ఠానమే నిర్ణయిస్తుందని స్పష్టీకరణ
- కొండా మురళికి ఎమ్మెల్సీ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్న
- బీసీల పట్ల వివక్ష చూపుతున్నారని రేవంత్‌పై ఆరోపణలు

తెలంగాణ కాంగ్రెస్‌లో పరకాల అసెంబ్లీ టికెట్ వ్యవహారం మరోసారి వేడెక్కింది. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల పిలుపునిచ్చారు. దీనిపై - మిగతా 2 లో


# రష్యాలో డ్రోన్ దాడి.. భారత వైద్య విద్యార్థికి గాయాలు

- రష్యాలోని ఉఫాలో డ్రోన్ దాడిలో భారత విద్యార్థికి గాయాలు
- బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో చదువుతున్న బాధితుడు
- విద్యార్థి ఆరోగ్యం నిలకడగా ఉందని ప్రకటించిన భారత ఎంబసీ



రష్యా-ఉక్రెయిన్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో, రష్యాలోని ఉఫా నగరంలో జరిగిన డ్రోన్ దాడిలో ఒక భారతీయ విద్యార్థి గాయపడ్డారు. ప్రస్తుతం బాధితుడు స్థానిక ఆసుపత్రిలో చికిత్స - మిగతా 2 లో

# 'జమ్మూకశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం'



- అమెరికా రాయబారి సెర్గియో
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన అమెరికా రాయబారి సెర్గియో గోర్
- జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని స్పష్టం చేసిన అమెరికా ప్రతినిధి

జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని అమెరికా రాయబారి సెర్గియో గోర్ స్పష్టం చేశారు. కేంద్రం, జమ్మూకశ్మీర్ యంత్రాంగం భద్రతను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. ఈ నేపథ్యంలోనే అమెరికా తన ప్రయాణ హెచ్చరికను మరోసారి సమీక్షించే అవకాశం ఉందని వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో శ్రీనగర్‌లో భేటీ అనంతరం గోర్ మీడియాతో మాట్లాడారు. 2019లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత, అలాగే 2025లో - మిగతా 2 లో



## హార్ముజ్‌పై ఇరాన్ పట్టు సడలుతోందా

- కీలక జలసంధిలో మారుతున్న సమీకరణాలు
- 2 వారాల్లో ఒమన్ మార్గాన్ని ఎంచుకున్న 80 శాతం నౌకలు
- అమెరికా నౌకాదళ రక్షణతో పెరుగుతున్న నౌకల రాకపోకలు
- ప్రత్యామ్నాయ మార్గంతో ఇరాన్‌కు టోల్ ఆదాయం తగ్గే పరిస్థితి

ప్రపంచ ఇంధన రవాణాకు గుండెకాయలాంటి హర్మూజ్ జలసంధి ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ కీలక సముద్ర మార్గంపై ఇరాన్ ఆధిపత్యం క్రమంగా తగ్గుతోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అమెరికా నౌకాదళం కొనసాగిస్తున్న దిగ్బంధం, ప్రత్యామ్నాయ మార్గాల్లో పెరుగుతున్న నౌకల రాకపోకలు ఇందుకు కారణంగా నిలుస్తున్నాయి. దీంతో యుద్ధం మొదలైన తర్వాత తొలిసారిగా హర్మూజ్‌పై ఇరాన్ పట్టు బలహీనపడుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.సముద్ర నౌకల కదలికలను పర్యవేక్షించే మెరైన్‌ట్రాఫిక్ గణాంకాల ప్రకారం.. - మిగతా 2 లో

# 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు




దేశంలో రైల్వే మౌలిక వసతులను బలోపేతం చేసే దిశగా కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయం - మిగతా 2 లో

# ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

- వైసీపీ అధినేత జగన్
- రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నేతలతో జగన్ భేటీ
- కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్న జగన్
- రాబోయే ఎన్నికల్లో వైసీపీదే విజయమని ధీమా



కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో రాజమండ్రి రూరల్ నియోజకవర్గ నాయకులు, స్థానిక సంస్థల మాజీ ప్రజాప్రతినిధులతో ఆయన కీలక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ - మిగతా 2 లో

# ప్రజాసమస్యలు అసెంబ్లీలో చర్చిస్తేనే విలువ

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చిస్తే విలువ, గుర్తింపు
- అలాకాకుండా బయట కూర్చొని ఎంత మాట్లాడినా విలువ ఉండదు
- అసెంబ్లీ లాబీలో మీడియాతో చంద్రబాబు



దేవాలయం వంటి అసెంబ్లీని ఓ పార్టీ మొత్తం బహిష్కరించడం చరిత్రలోనే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో మాట్లాడిన చంద్రబాబు అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చిస్తే విలువ, గుర్తింపు ఉంటాయని, అలాకాకుండా బయట కూర్చొని ఎంత మాట్లాడినా ఏం విలువ ఉండదని వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అసెంబ్లీ అనేది అత్యున్నత స్థానమని అలాంటి వేదికను ఓ పార్టీ బహిష్కరించడం తన రాజకీయ జీవితంలో చూడలేదన్నారు. ప్రజలు సభ్యుల్ని ఎన్నుకునేది తమ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతారనేనని సీఎం అన్నారు.గతంలో 1978లో వెంకయ్యనాయుడు, జైపాల్‌రెడ్డిలు ఇద్దరే సభను అల్లాడించారని గుర్తు చేశారు. 1989-94 సమయంలో ఎన్టీఆర్ మధ్యలో కొన్ని రోజులు సభకు రాకపోయినా తామంతా పార్టీ తరపున అసెంబ్లీలో ప్రజల కోసం పోరాడామని వివరించారు. 2019-24 మధ్య తాను సభలో సవాల్ చేసి బయటకు వచ్చినా తమ ఎమ్మెల్యేలు చివరి రోజు వరకు ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగించారని వెల్లడించారు.గ్రూప్-1 అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకే సభకు రాకుండా బయట కూర్చొని డీఎస్సీపై - మిగతా 2 లో

# 'విశాఖపట్నం' ఇక 'ఏఐ పట్నం'
## డేటా సెంటర్లపై అనుమానాలు వద్దు

- రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్
- విశాఖ డేటా సెంటర్లపై అపోహలు వ్యాప్తి చేస్తున్నారన్న మంత్రి
- డేటా సెంటర్లకు పోలవరం పారిశ్రామిక వాటా నుంచి నీటిని కేటాయిస్తామని స్పష్టత
- థర్మల్ పవర్ ప్లాంట్‌తో పోలిస్తే డేటా సెంటర్ల నీటి వినియోగం చాలా తక్కువని వివరణ
- నీటి వనరులపై ప్రభావం చూపుతాయని పౌర సంఘాలు, విపక్షాల ఆందోళన



**కబురు న్యూస్, అమరావతి, ఆగస్టు 19 :** విశాఖపట్నంలో ఏర్పాటు కానున్న డేటా సెంటర్లపై కొందరు ఉద్దేశపూర్వకంగా అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని ప్రజలు నమ్మవద్దని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. డేటా సెంటర్లకు అవసరమైన నీరు, విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రణాళికతో ఉందని, దీనివల్ల ప్రజలకు గానీ, సాగునీటికి గానీ ఎలాంటి ఇబ్బంది ఉండదని - మిగతా 2 లో

# దారికొచ్చిన జార్ఖండ్!



కేంద్ర విద్యామంత్రి రాజీనామా కోరుతూ వినూత్న తరహా నిరసనలతో, నిరాహార దీక్షలతో ఢిల్లీ జంతర్ మంతర్‌లో ఊహించని విజయం సాధించిన జెన్ జీ... రాంచీలో సైతం ఘన విజయం సాధించింది. జార్ఖండ్ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్--కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవెల్ (జేఎస్ఎస్సీ--సీజీఎల్) పరీక్షను రద్దు చేయటానికి ఎట్టకేలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అంగీకరించింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రకటనతో ఉద్యమకారుల శిబిరం ఆనందోత్సాహాలతో పొంగిపోగా... రాష్ట్రంలో గత పన్నెండేళ్ల నుంచీ జరిగిన పరీక్షల్లో అవకతవకలు జరిగాయనీ, వాటిపై కూడా చర్యలు తీసుకోబోతున్నామనీ ఆయన చెప్పటం వేలాదిమంది ఉద్యోగుల జీవితాలను ప్రశ్నార్థకం చేసింది. ఆ నియామకాలన్నీ రద్దు చేస్తారా... చేస్తే దానికి అనుసరించే విధానమేమిటన్న ప్రశ్న ఇప్పుడందర్నీ వేధిస్తోంది. వీరుగాక తమ ఫలితాల కోసం ఎదురుచూస్తున్న వారున్నారు. అన్నీ పూర్తయి నియామకాల కోసం ఎదురుచూస్తున్న మరో 1,975 మంది వీరికి అదనం.తగిన విద్యార్హతలు గలవారంతా ప్రభుత్వోద్యోగం కోసం వెంపర్లాడతారు. ప్రయత్నం ఫలిస్తే జీవితంలో శాశ్వతంగా స్థిరపడిపోవచ్చని ఆశపడతారు. ఆ ఉద్యోగ భద్రత అలాంటిది మరి. కానీ ప్రభుత్వోద్యోగాలు వందల్లో ఉంటే, పోటీపడేవారు లక్షల్లో ఉంటారు. అందుకే తమ చదువులు ఎంతవరకూ పనికొస్తాయన్న భయాందోళనలు అభ్యర్థుల్లో సహజంగానే ఉంటాయి. ఈ పరిస్థితిని శిక్షణ సంస్థలు సొమ్ముచేసుకుంటాయి. లక్షలమంది వేలకు వేలు ఖర్చుచేస్తారు. తీరా ప్రశ్నపత్రాలు లీకయ్యాయని తెలిశాక అలాంటివారి గుండె రగిలిపోదా? ఈ ఆగ్రహావేశాలనుంచే జెన్ జీ ఉద్యమం పురుడు పోసుకుంది. కేంద్ర స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష అయినా, ఇప్పుడు జార్ఖండ్‌లో జరిగిన ఉద్యోగ నియామకాలైనా వివాదాస్పదంగా మారింది అందుకే. సమాజంలో, జీవితంలో అనిశ్చితి అలుముకున్న వర్తమానంలో అన్యాయం జరిగిందనుకున్నప్పుడు ఉద్యమాలు పోటెత్తడం అనివార్యమని గ్రహించక, యువత డిమాండ్లను అవగాహన చేసుకోక తమకు అలవాటైన పద్ధతుల్లో ఉద్యమాల్ని అణిచేద్దామని ఢిల్లీలోనూ, రాంచీలోనూ పాలకులు ప్రయత్నించారు. రెండుచోట్లా పాలక కూటములు వేర్వేరు. అవి పరస్పరం ప్రత్యర్థి పక్షాలు. అయినా వారి చర్యల్లో సారూప్యత కనబడటం గమనించదగ్గది. రెండుచోట్లా చివరకు పాలకులు వాస్తవం గ్రహించక తప్పలేదు.జార్ఖండ్‌లో ఉద్యోగ నియామక పోటీ పరీక్షలన్నిటినీ టీఎస్సార్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేటు లిమిటెడ్(టీడీపీఎల్) నిర్వహిస్తూ వచ్చింది. ఈ సంస్థ జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) కోసం ఇంతవరకూ 10 పరీక్షలు, జెఎస్ఎస్సీకి 5 నిర్వహించింది. వీటిద్వారా బ్లాక్ సప్లయ్ ఆఫీసర్ మొదలుకొని డిప్యూటీ కలెక్టర్, టీచర్, సివిల్ జడ్జీ, ప్రాసిక్యూటర్ వరకూ అనేక పోస్టులు భర్తీ అయ్యాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో త్రిశంకు స్వర్గంలో పడ్డామనీ, జనం దృష్టిలో నేరగాళ్లుగా మిగులుతామనీ వారంతా గొల్లుమంటున్నారు. తమ నిర్లక్ష్యంతో, కొన్నిసార్లు కుమ్మక్కుతో యువత ఆశయాలపై చన్నీళ్లు చల్లుతున్నామని పాలకులు గుర్తించటం లేదు.ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం మొండిగా ప్రవర్తిస్తోంది. టీడీపీ నేతలు క్రీడా ధ్రువీకరణ పత్రాలివ్వటం, సర్కారు ఉద్యోగాలు పంచడం వింత. జాతీయస్థాయి పతక గ్రహీతలు కూడా వారిముందు బలాదూరే! కూటమి భాగస్వామిగా ఉన్న బీజేపీ కళ్లు మూసుకుంది. జార్ఖండ్‌లో ఉద్యమవీరుల పార్టీగా ప్రతిష్ఠ పొందేందుకు నానారకాల ప్రయత్నం చేసిన పక్షమే అక్రమాలెక్కడంటూ దబాయింపులకు దిగుతోంది. దగాపడిన డీఎస్సీ అభ్యర్థులు చానెళ్లలో తమ గోడు వినిపిస్తుంటే... ప్రశ్నపత్రాల లీక్ మొదలుకొని ర్యాంకుల ప్రకటన, నియామకాల వరకూ సర్వం సందేహాలకు తావిస్తుంటే టీడీపీకి 'తందాన తాన' పక్షంగా మిగిలింది. పరీక్ష నిర్వహణ వ్యవస్థలో ఉన్న వ్యక్తే ఫస్ట్ ర్యాంకర్ అని తెలిసి గుట్టుచప్పుడు కాకుండా అతగాడి పేరు డేటానుంచి మాయం చేయటం దేన్ని సూచిస్తోంది? జార్ఖండ్‌ను చూశాకైనా బుద్ధి తెచ్చుకుని తప్పు గ్రహించక పోతే కూటమి పక్షాలకు ఏపీ జనం టోకున బుద్ధి చెప్పటం ఖాయం.

## 'విశాఖపట్నం' ఇక 'ఏఐ పట్నం'.. డేటా సెంటర్లపై అనుమానాలు వద్దు



**మొదటిపేజీ తరువాయి -** అసెంబ్లీ వేదికగా ఆయన హామీ ఇచ్చారు. నేడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సుదీర్ఘంగా సమాధానమిచ్చారు.డేటా సెంటర్లకు నీటి కేటాయింపులపై వస్తున్న ఆందోళనలు అనవసరమని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. "గోదావరి నుంచి ఏటా సగటున 3,000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. విశాఖలో 6.5 గిగావాట్ల డేటా సెంటర్లు ఏర్పాటు చేసినా, వాటికి అవసరమయ్యేది కేవలం 3 టీఎంసీల నీరే. పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా విశాఖకు తరలిస్తున్న నీటిని తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు కేటాయించాం. ఈ పారిశ్రామిక వాటా నుంచే డేటా సెంటర్లకు నీరు అందిస్తాం. నగర ప్రజల తాగునీటి వ్యవస్థ నుంచి ఒక్క చుక్క కూడా మళ్లించం. పైగా, ఇప్పుడు ఎయిర్ కూలింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలు అందుబాటులోకి రావడంతో నీటి వినియోగం గణనీయంగా తగ్గుతోంది" అని వివరించారు. రాబోయే 18 నెలల్లో పోలవరం నుంచి గ్రావిటీ ద్వారా విశాఖకు తాగునీరు అందిస్తామని, డేటా సెంటర్ల కోసం ప్రత్యేక పైప్‌లైన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు.విద్యుత్ సరఫరా, ఛార్జీల విషయంలోనూ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ఉందని లోకేశ్ అన్నారు. ఒక గిగావాట్ థర్మల్ ప్లాంట్‌కు, డేటా సెంటర్‌కు వినియోగించే నీటి కన్నా పది రెట్లు ఎక్కువ అవసరమని, కానీ దాని గురించి ఎవరూ మాట్లాడరని ఆయన చురక అంటించారు. "డేటా సెంటర్లు తప్పనిసరిగా 70% గ్రీన్ ఎనర్జీనే వాడాలని స్పష్టమైన నిబంధన పెట్టాం. సౌర, పవన విద్యుత్‌ను వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నాం. ప్రధాని మోదీ తెచ్చిన 'వన్ నేషన్-వన్ గ్రిడ్' విధానంతో రాయలసీమలో ఉత్పత్తి అయ్యే పునరుత్పాదక శక్తిని దేశంలో ఎక్కడికైనా పంపవచ్చు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలుమార్లు చెప్పారు. పైగా ఈ ఏడాది 13 పైసలు తగ్గించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిది" అని లోకేశ్ గుర్తుచేశారు.డేటా సెంటర్ల రాకతో విశాఖ స్వరూపమే మారిపోతుందని, ఇది కేవలం కొన్ని ఉద్యోగాలకే పరిమితం కాదని మంత్రి తెలిపారు. "గూగుల్ వంటి దిగ్గజ సంస్థ విశాఖకు వస్తుండటంతో దాని చుట్టూ బలమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ (ఎకో సిస్టమ్) ఏర్పడుతుంది. కూలింగ్ సిస్టమ్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఫైబర్ తయారీ వంటి అనుబంధ పరిశ్రమలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, ముఖ్యంగా రాయలసీమకు వస్తున్నాయి. ఒక్క కూలింగ్ ఎకోసిస్టమ్ వల్లే రాయలసీమలో 20,000 ఉద్యోగాలు రాబోతున్నాయి. లాజిస్టిక్స్, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీ వంటి రంగాల్లోనూ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని ఆయన పేర్కొన్నారు. కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ చెప్పినట్లుగా, విశాఖపట్నం ఇక 'ఏఐ పట్నం'గా మారబోతోందని, ఏఐకి సంబంధించిన కోర్సులతో ఒక అమెరికన్ విశ్వవిద్యాలయం కూడా ఇక్కడ ఏర్పాటు కానుందని వెల్లడించారు.1995లో కంప్యూటర్లపై ఇలాంటి దుష్ప్రచారమే చేశారని, అప్పుడు ప్రభుత్వం వెనక్కి తగ్గి ఉంటే హైదరాబాద్ నేటి ఐటీ హబ్‌గా ఎదిగేది కాదని లోకేశ్ వ్యాఖ్యానించారు. అభివృద్ధి జరుగుతున్నప్పుడు పర్యావరణంపై కొంత భారం ఉంటుందని, కానీ దాన్ని కనిష్ఠ స్థాయికి తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. రాజకీయ లబ్ధి కోసం చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలను కోరారు.

# 'జమ్మూకశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం'

**మొదటిపేజీ తరువాయి -** పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో అమెరికా రాయబారి జమ్మూకశ్మీర్‌లో ప్రత్యేకంగా పర్యటించడం ఇదే తొలిసారి.'జమ్మూకశ్మీర్‌కు తొలిసారి రావడం ఆనందంగా ఉంది. ఇది ఎంతో అందమైన ప్రాంతం. ఒమర్‌తో భేటీ చాలా స్నేహపూర్వకంగా, సానుకూలంగా సాగింది. సమావేశంలో చర్చించిన అంశాలను వాషింగ్టన్, దిల్లీలోని సంబంధిత వర్గాలతో ముందుకు తీసుకెళ్తున్నాం. జమ్మూకశ్మీర్‌ను మరింత సురక్షితంగా మార్చేందుకు కేంద్రం, స్థానిక ప్రభుత్వం అద్భుతమైన చర్యలు తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా పౌరుల కోసం జారీ చేసిన ప్రయాణ హెచ్చరికను సమీక్షించనున్నాం. ప్రస్తుతం అమెరికా జమ్మూకశ్మీర్‌కు లెవల్-4 డోంట్ ట్రావెల్ హెచ్చరికను జారీ చేసింది. ఈ హెచ్చరికను తక్కువ స్థాయికి మార్చే అంశాన్ని పరిశీలిస్తాం. అమెరికన్లు జమ్మూకశ్మీర్ అందాలను, ఇక్కడి అవకాశాలను ఆస్వాదించేందుకు రావాలని కోరుకుంటారు. అయితే ఈ విషయంలో శ్రీనగర్ నుంచే ఎలాంటి తుది ప్రకటన చేయలేను. అమెరికా ఎప్పటికప్పుడు తన ప్రయాణ హెచ్చరికలను సమీక్షిస్తుంది. జమ్మూకశ్మీర్‌లో భద్రత పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని తాజా పరిస్థితులను పరిశీలిస్తాం' అని సెర్గియో గోర్ పేర్కొన్నారు.అమెరికా-జమ్మూకశ్మీర్ మధ్య ఆర్థిక సంబంధాలను మరింత విస్తరించడంపై ఒమర్ అబ్దుల్లాతో చర్చించినట్లు గోర్ తెలిపారు. పర్యాటకం, ఉద్యానవన రంగం, నూతన ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చ జరిగినట్లు ఒమర్ అబ్దుల్లా కూడా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. అమెరికా రాయబారితో జరిగిన భేటీ సంతోషకరంగా సాగిందని పేర్కొన్న ఒమర్, జమ్మూకశ్మీర్, అమెరికా మధ్య సంబంధాలను మరింత విస్తరించేందుకు ఈ చర్చలు దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గోర్ పర్యటనకు ముందు కూడా ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. చాలా కాలం తర్వాత అమెరికా రాయబారి జమ్మూకశ్మీర్‌కు వస్తున్నారని, ఆయనతో మాట్లాడతానని, ఆయన అభిప్రాయాలను తెలుసుకోవాలని ఉందని అన్నారు. అయితే జమ్మూకశ్మీర్‌కు సంబంధించిన అంతర్గత వ్యవహారాలు పూర్తిగా భారత్‌కు సంబంధించినవేనని స్పష్టం చేశారు. తమ సమస్యలను మరో దేశ రాయబారికి ఫిర్యాదు చేయడం తనకు అలవాటు లేదన్నారు. తమ సమస్యలు వాషింగ్టన్‌లో పరిష్కారం కావని, మన సొంత ప్రభుత్వం ద్వారానే పరిష్కారమవుతాయని వ్యాఖ్యానించారు.జమ్మూకశ్మీర్, లద్ధాఖ్‌లకు రెండు రోజుల పర్యటన కోసం ఆయన బుధవారం శ్రీనగర్ చేరుకున్నారు. గోర్ గురువారం లద్దాఖ్‌లో పర్యటించనున్నారు. శ్రీనగర్‌లో వాణిజ్య, ఇతర సంఘాల సభ్యులతో సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై అమెరికా రాయబారి సానుకూల వ్యాఖ్యలు చేయడం, ప్రయాణ హెచ్చరికను తగ్గించే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా 2019 తర్వాత తొలిసారి అమెరికా రాయబారి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం, కేంద్రం-స్థానిక యంత్రాంగం భద్రతా చర్యలను ప్రశంసించడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఇటీవల ఉగ్రవాద నిరోధక చర్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతోనూ సెర్గియో గోర్ చర్చించారు. అలాగే భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడుతున్న సమయంలో ఆయన పర్యటన జరగడం గమనార్హం.

## ప్రజాసమస్యలు అసెంబ్లీలో చర్చిస్తేనే విలువ

**మొదటిపేజీ తరువాయి -** బురద చల్లుతున్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం కోత పెట్టిన బీసీ రిజర్వేషన్లను తామే పునరుద్ధరించామని, ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని అన్ని వర్గాలు స్వాగతిస్తున్నాయని చంద్రబాబు అన్నారు.పార్టీ నాయకుడు అసత్యాలు ఎన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, అతని మాటలను ప్రజలు పట్టించుకోవడం కూడా లేదని స్పష్టం చేశారు.ఇదిలా ఉండగా మరోవైపు మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని విచారణ జరిపించాలంటూ వైఎస్సార్సీపీ సభ్యుల ఆందోళనతో శాసనమండలి కార్యకలాపాలకు మూడో రోజు కూడా అంతరాయం కలిగింది. వైఎస్సార్సీపీ సభ్యుల తీరుపై మంత్రులు పార్థసారధి, నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను ఆర్డర్‌లో పెట్టాలంటూ మండలి ఛైర్మన్‌ని మంత్రులు కోరే సందర్భంలో కాసేపు వాడీవేడి చర్చ జరిగింది.

## ఎన్నికలకు సిద్ధంకండి.. గెలుపే లక్ష్యంగా పని చేయండి

**మొదటిపేజీ తరువాయి -** ఇన్‌ఛార్జ్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతో పాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు, దృష్టి మళ్లించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎన్నికలలో ప్రజల ఆమోదాన్ని అడ్డుకోవడానికి అధికార యంత్రాంగాన్ని, పోలీసులను ప్రయోగించే అవకాశం ఉందని, అన్నింటినీ ఎదుర్కొని పోరాటానికి సిద్ధం కావాలని నాయకులకు సూచించారు. వైసీపీకి ఉన్న ప్రజాదరణతో రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మరో ఏడాదిలో తన పాదయాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు.

## రష్యాలో డ్రోన్ దాడి.. భారత వైద్య విద్యార్థికి గాయాలు

**మొదటిపేజీ తరువాయి -** పొందుతున్నారని, అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని మాస్కోలోని భారత రాయబార కార్యాలయం బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.ఉఫాలోని బష్కిర్ స్టేట్ మెడికల్ యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్న ఈ విద్యార్థిపై డ్రోన్ దాడి జరిగినట్లు సమాచారం. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం (ఎంబసీ) తక్షణమే స్పందించింది. గాయపడిన విద్యార్థితో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా సదరు విద్యార్థికి సంబంధించిన వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచారు.గత మూడు రోజులుగా రష్యా భూభాగంపై ఉక్రెయిన్ డ్రోన్ దాడులను తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో, మాస్కోకు సుమారు 1,200 కిలోమీటర్ల దూరంలో ఉన్న కీలక పారిశ్రామిక నగరం ఉఫా లక్ష్యంగా దాడులు కొనసాగుతున్నాయి. ఇక్కడి చమురు శుద్ధి కర్మాగారంపై సైతం దాడులు జరిగినట్లు వార్తలు వెలువడుతున్నాయి.

## భారీ చిత్రాలకు కొత్త రూల్.. తెలంగాణ సర్కార్ కీలక ఉత్తర్వులు




**మొదటిపేజీ తరువాయి -** టికెట్ ధరల పెంపు ద్వారా అదనంగా వచ్చే వసూళ్లలో 20 శాతం మొత్తాన్ని సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించాలని స్పష్టం చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎఫ్‌డీసీ)కు ఇవ్వాలని ఆదేశించింది ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. 'పెద్ది', 'రాజాసాబ్', 'మనశంకర వరప్రసాద్ గారు', 'అఖండ 2' వంటి చిత్రాలకు ఇది వర్తించనుంది. ఈ సినిమాల టికెట్ ధరల పెంపుతో వచ్చిన కలెక్షన్‌లో 20 శాతాన్ని తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో పాటు, టీజీఎఫ్‌డీసీ ఖాతాల్లో జమ చేయాల్సి ఉంటుంది.ఈ 20 శాతం వాటాను ఎగ్జిబిటర్ల (థియేటర్ల యజమానులు) నుంచి వసూలు చేసి, సంబంధిత ఖాతాల్లో జమ చేయాల్సిన బాధ్యత నిర్మాతలపై ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. ఇటీవల విడుదలైన భారీ చిత్రాలతో పాటు భవిష్యత్తులో రాబోయే పెద్ద సినిమాలకు కూడా ఈ నిబంధన కచ్చితంగా అమలు చేయాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నిర్ణయంతో సినీ పరిశ్రమలోని కార్మికుల సంక్షేమానికి ఆర్థిక భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

## హార్ముజ్‌పై ఇరాన్ పట్టు సడలుతోందా

**మొదటిపేజీ తరువాయి -** గత వారం హార్మూజ్ జలసంధిని కనీసం 95 నౌకలు దాటాయి. అంతకుముందు వారంలో ఈ సంఖ్య 118గా ఉంది. అయితే నౌకలు ఎంచుకుంటున్న మార్గంలో కీలకమైన మార్పు కనిపించింది. గత రెండు వారాల్లో హార్మూజ్ దాటిన నౌకల్లో దాదాపు 80 శాతం ఒమన్ వైపు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నాయి.ఈ మార్గాన్ని ఐక్యరాజ్యసమితి అనుమతించింది. అయితే దీన్ని ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇరాన్ హెచ్చరికలను పట్టించుకోకుండా అమెరికా రక్షణపై నమ్మకంతో నౌకలు ఈ మార్గంలో సాగుతున్నాయి.ఇరాన్ సూచించిన మార్గాన్ని నౌకలు ఎంచుకోకపోవడంతో ఆ దేశానికి మరో దెబ్బ తగిలింది. జలసంధి మీదుగా వెళ్లే నౌకల నుంచి టోల్ వసూలు చేసే అవకాశం తగ్గింది. మధ్యప్రాచ్య దేశాలు కూడా ఈ విధానాన్ని అంగీకరించేందుకు ఆసక్తి చూపడం లేదు.సౌదీ అరేబియా, కువైట్, యూఏఈ వంటి చమురు ఉత్పత్తి దేశాలు భారీ చమురు నౌకలను హార్మూజ్ మీదుగా పంపిస్తున్నాయి. గల్ఫ్ ఆఫ్ ఒమన్ దాటిన తర్వాత అక్కడి నుంచి ఇతర నౌకలకు చమురును బదిలీ చేస్తున్నాయి.ఇరాన్ దాడులను తప్పించుకునేందుకు కొన్ని భారీ నౌకలు తమ ట్రాన్స్‌పాండర్లను ఆపివేస్తున్నాయి. దీంతో వాటి కదలికలను సాధారణ ట్రాకింగ్ వ్యవస్థలు కూడా గుర్తించలేకపోతున్నాయి. ఈ రహస్య రాకపోకలను 'డార్క్ షిప్పింగ్'గా పిలుస్తున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హార్మూజ్ జలసంధికి సంబంధించి కీలక ప్రకటన చేశారు. జలసంధిలో ఉంచిన సముద్రపు మైన్లను తొలగించామని తెలిపారు. నౌకాదళ దిగ్బంధం కొనసాగుతోందని స్పష్టం చేశారు.హార్మూజ్ జలసంధి నుంచి సాధారణంగా ప్రపంచ చమురు, సహజ వాయువు రవాణాలో దాదాపు ఐదో వంతు సాగుతుంది. తాజాగా అమెరికా అంచనాల ప్రకారం.. హార్మూజ్ మీదుగా, ప్రత్యామ్నాయ మార్గాల గుండా కలిపి రోజుకు సుమారు 1.5 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరుగుతోంది. యుద్ధానికి ముందు ఉన్న రోజువారీ 2 కోట్ల బ్యారెళ్ల సగటుకు ఇది చేరువ కావడం గమనార్హం.

## 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

**మొదటిపేజీ తరువాయి -** తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర ఆర్థిక వ్యవహారాల కమిటీ భేటీలో రూ.9,450 కోట్ల అంచనా వ్యయంతో 410 కిలోమీటర్ల మేర నాలుగు నూతన రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం దక్కింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని 8 జిల్లాల వ్యాప్తంగా ఈ రైల్వే నెట్‌వర్క్ విస్తరించనుంది.ఈ నెట్‌వర్క్‌లో భాగంగా ఖరగ్‌పూర్ - భద్రక్, భద్రక్ - హరిదాస్‌పూర్, గూడూరు - గుమ్మిడిపూండి, కటక్ - పారాదీప్ మార్గాల్లో 3, 4వ రైల్వే లైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. 2030-31 నాటికి పూర్తి కానున్న ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు రూ.6,448 గ్రామాలకు రవాణా అనుసంధానత మెరుగవనుంది. అంతే కాకుండా ప్రయాణికులకు మరింత వేగవంతమైన, సురక్షితమైన సేవలు అందనున్నాయి. వీటికి తోడు, బిహార్‌లో భారత్-నేపాల్ సరిహద్దులకు కనెక్టివిటీని పెంచేలా ముజఫర్‌పూర్-సీతామర్హి-సోన్‌బర్సా మధ్య ఉన్న ఛీం-22ని రూ.3,590 కోట్లతో నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టులతో ఆయా ప్రాంతాల్లోని సుమారు 60 లక్షల జనాభా ఉన్న 6,448 గ్రామాలకు రవాణా సదుపాయాలు మెరుగవ్వనున్నాయి. సరకు రవాణా సామర్థ్యం అదనంగా 76 మిలియన్ టన్నులకు పెరిగి పర్యాటకం, పారిశ్రామికాభివృద్ధి మరింతగా పుంజుకోనున్నాయని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచారు

**మొదటిపేజీ తరువాయి -** ఈ నెల 11న కొండమల్లేపల్లిలోని నాగార్జున పాఠశాల ప్రిన్సిపల్ రూపారెడ్డి ఇంట్లో చోరీ చేసేందుకు ఇద్దరు విద్యార్థులు పథకం రచించారు. అందులో ఒకరు మాస్క్ ధరించి గోడ దూకి ఇంట్లోకి ప్రవేశించాడు. అయితే, ప్రమాదవశాత్తు మాస్క్ జారిపోవడంతో రూపారెడ్డి అతడిని గుర్తుపట్టారు. దీంతో భయాందోళనకు గురైన నిందితుడు, తన వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. 27 సార్లు పొడిచి చంపిన అనంతరం, ఆమె ఫోన్‌ను తీసుకుని అక్కడి నుంచి పరారయ్యాడు.ఈ కేసు దర్యాప్తు కోసం పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సుమారు 70 సీసీటీవీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఎస్పీ తెలిపారు. పాఠశాల పునఃప్రారంభమైన తర్వాత గైర్హాజరైన వారిలో ఇద్దరు విద్యార్థులు విపరీతంగా డబ్బు ఖర్చు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, వారిని అదుపులోకి తీసుకుని విచారించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.గతంలో హాస్టల్‌లో ఉన్న సమయంలో నిందితుడి వద్ద నగదు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి అతడిని మందలించారు. అప్పటి నుంచి ఆమెపై కక్ష పెంచుకున్న నిందితుడు, ప్రధానంగా డబ్బు కోసమే ఈ హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుల నుంచి రూ. 1.54 లక్షల నగదు, ఒక ఐఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నోట్లపై ఉన్న రక్తపు మరకలను ల్యాబ్‌లో పరీక్షించగా, అవి మనిషి రక్తమేనని నిర్ధారణ అయింది. నిందితులు మైనర్లు కావడంతో వారిని జువైనల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరుపరుస్తామని ఎస్పీ వివరించారు.

## సీటు రగడ.. సీఎం రేవంత్‌పై కొండా సుష్మిత సంచలన వ్యాఖ్యలు

**మొదటిపేజీ తరువాయి -** మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత తీవ్రంగా స్పందించారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అభ్యర్థిని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు.పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి టికెట్ ఇస్తామని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని సుష్మిత నిలదీశారు. పరకాలలో రేవూరి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో టికెట్లను పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని, నేతలు కాదని అన్నారు.తన తండ్రి కొండా మురళిని రేవంత్‌రెడ్డి ఎందుకు పక్కన పెడుతున్నారని సుష్మిత ప్రశ్నించారు. కొండా మురళి సాధారణ నేత కాదని, కింగ్ మేకర్ అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌లో తొలుత కోరింది కొండా దంపతులేనని గుర్తుచేశారు. పీసీసీ చీఫ్ అయిన తర్వాత రేవంత్‌రెడ్డి తమ ఇంటికి వచ్చారా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకపోయినా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని సుష్మిత పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఆ హామీ ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. సంగారెడ్డి టికెట్‌ను అధిష్ఠానం నిర్ణయిస్తుందని చెప్పిన సీఎం.. పరకాల విషయంలో మాత్రం తానే ఎలా నిర్ణయం చెబుతారని నిలదీశారు.యువతకు టికెట్లు ఇవ్వాలని చెబుతూ రేవూరి ప్రకాశ్‌రెడ్డికి మరోసారి అవకాశం ఇస్తామని చెప్పడం ఏంటని ఆమె ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి పూటకో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. సీఎం పదవిని కాపాడుకోవాలంటే నిబద్ధత అవసరమని వ్యాఖ్యానించారు. బీసీల పట్ల వివక్ష చూపుతున్నారంటూ ఆరోపించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపైనా సుష్మిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మరో 'పొంగు' ఉందని, ఆ పొంగు ఎక్కువ కాలం ఉండదని అన్నారు. ముఖ్యమంత్రి ఎవరో తెలియని పరిస్థితి ఉందంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి.

## అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా 60 కి.మీ. చొరబాటు

# ఖండించిన కేంద్ర మంత్రి రిజిజు

**భారత్-చైనా మధ్య సరిహద్దు ఇంకా స్పష్టంగా రూపుదిద్దుకోలేదన్న కేంద్రమంత్రి**

**కాంగ్రెస్ ప్రభుత్వాలు సరిహద్దుల్లో మౌలిక వసతులు నిర్మించలేదని వెల్లడి**

**తప్పుడు వీడియోలతో సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీయొద్దని వ్యాఖ్య**


**సరిహద్దు ప్రాంతాల్లో ఐటీబీపీ పెట్రోలింగ్ బలోపేతం చేశామన్న కిరణ్ రిజిజు**



అరుణాచల్ ప్రదేశ్‌లోకి చైనా సైన్యం 60 కిలోమీటర్ల మేర చొచ్చుకొచ్చిందంటూ వస్తున్న వార్తలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. ఈ కథనాలు పూర్తిగా వాస్తవ విరుద్ధమని స్పష్టం చేశారు. అరుణాచల్‌లోని అప్పర్ సుబన్‌సిరి జిల్లాలో వాస్తవాధీన రేఖను దాటి చైనా సైనికులు లోపలికి వచ్చినట్లు స్థానికులు ఆరోపించిన నేపథ్యంలో ఈ వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా కిరణ్ రిజిజు మాట్లాడుతూ, "భారత్-చైనా మధ్య అరుణాచల్ ప్రదేశ్‌లో సుదీర్ఘ సరిహద్దు ఉంది. క్షేత్రస్థాయిలో ఈ సరిహద్దును ఇప్పటికీ పూర్తిస్థాయిలో, స్పష్టంగా నిర్ణయించలేదు. టిబెట్‌తో మన సరిహద్దును గతంలో సరిగ్గా గుర్తించకపోవడం వల్ల కొన్ని ప్రాంతాల్లో చైనా కార్యకలాపాలు పెరిగాయి" అని వివరించారు. స్థానికుల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని చెబుతూనే, బంగ్లాదేశ్‌కు చెందిన పాత వీడియోలను సామాజిక మాధ్యమాల్లో చూపిస్తూ తప్పుడు ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. ఇటువంటి చర్యలు సరిహద్దుల్లో పహారా కాస్తున్న సైనిక బలగాల మనోధైర్యాన్ని దెబ్బతీస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు.సరిహద్దుల్లో మౌలిక వసతుల కల్పనలో గత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కిరణ్ రిజిజు ఈ సందర్భంగా ఆరోపించారు. "సరిహద్దు ప్రాంతాల్లో రోడ్లు నిర్మించకపోవడమే తమ విధానమని నాటి రక్షణ మంత్రి ఏకే ఆంటోనీ పార్లమెంటులోనే చెప్పారు. దీనివల్ల చైనా మనకంటే ముందే అక్కడే మౌలిక సదుపాయాలను నిర్మించుకోగలిగింది. 2014లో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రోడ్లు లేని మారుమూల ప్రాంతాల్లోనూ యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు చేపట్టాం" అని తెలిపారు. సరిహద్దులు స్పష్టంగా లేని కొన్ని ఎత్తయిన ప్రాంతాల్లో చైనా గతంలోనే శిబిరాలు ఏర్పాటు చేసుకుందని, అంతేకానీ భారత గ్రామాలను ఆక్రమించుకోలేదని రిజిజు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో ఇండో-టిబెటన్ బార్డర్ పోలీస్ (ఐటీబీపీ) గస్తీని మరింత బలోపేతం చేసినట్లు వెల్లడించారు.

ప్రభ మనం TELUGU DAILY
Gmail: prabhamanam@gmail.com
గురువారం 20-08-2026

# దంత సమస్యలకు దంత్ కాంతి ఒక దివ్యౌషధం.. ఇంటర్నేషనల్ జర్నల్‌లో కీలక విషయాలు!




మీరు ఏ టూత్‌పేస్ట్ వాడతారు? ఇది మీకు ఏ రకమైన టూత్‌పేస్ట్ అవసరమో దానిపై ఆధారపడి ఉంటుంది. దంత్ కాంతి టూత్‌పేస్ట్‌పై జరిగిన పరిశోధనలో ఆయుర్వేద పద్ధతిలో దంతాలను ఆరోగ్యంగా ఉంచే అన్ని లక్షణాలు దీనికి ఉన్నాయని పేర్కొంది. పతంజలి పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనలో ఈ టూత్‌పేస్ట్ వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. దంతాలను శుభ్రం చేసుకోవడం నుండి అనేక చిన్న సమస్యలను పరిష్కరించడం వరకు, మనం టూత్‌పేస్ట్‌ను ఉపయోగిస్తాం. ప్రస్తుతం మార్కెట్లో చాలా కంపెనీల టూత్‌పేస్టులు అందుబాటులో ఉన్నాయి. ఆరోగ్యంగా ఉండాలంటే కొందరు దంతాల ఆరోగ్యానికి ఇది ఉత్తమమని పేర్కొంటున్నారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా, పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ప్రజల ఎంపికగా ఉంది. ఆయుర్వేద లక్షణాల వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా, ఇప్పుడు చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. ఈ విషయంలో ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మల్టీ-డిస్ప్లే ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఒక అధ్యయనం కూడా ప్రచురించింది. ఇది దంత్ కాంతి ఇతర టూత్‌పేస్ట్‌ల కంటే మెరుగైనదని, ప్రజలలో దాని డిమాండ్ కూడా పెరుగుతోందని పేర్కొంది. మంచి దంత ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పతంజలి దంత్ కాంతి ఉత్తమమైనది. ఇది అనేక చిన్న దంత సమస్యలను కూడా సులభంగా నయం చేస్తుంది. మీ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే మీరు దానిని ఉపయోగించాలి. దంతాలు మెరుస్తూ ఉండటం వల్ల దుర్వాసన, దంతాలలో క్రిమికీటకాలను నివారిస్తుంది. ఇది దంతాల బలహీనతకు, దంతాల పసుపు రంగుకు చికిత్స చేస్తుందని పేర్కొంది. ప్రత్యేకత ఏమిటంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఆయుర్వేద సూత్రాల ఆధారంగా తయారు చేయడం జరిగింది. ఇందులో ఆయుర్వేద మూలికలను ఉపయోగించారు. దంత్ కాంతితో పోటీ పడటానికి, బహుళజాతి కంపెనీలు కూడా ఆయుర్వేద టూత్‌పేస్ట్‌ను మార్కెట్లోకి విడుదల చేయాల్సి వచ్చింది. ఇతర టూత్‌పేస్టుల కంటే దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఎక్కువగా అమ్ముడవుతోందని పరిశోధనలు చెబుతున్నాయి. అది అందుబాటులో లేని చాలా ప్రదేశాలలో, అక్కడ నివసించే ప్రజలు దానిని దూరం నుండి కొంటారు. దంత్ కాంతి అమ్మకాలు అనేక కోట్లు పెరిగాయని పరిశోధన పేర్కొంది. ఇతర టూత్‌పేస్ట్‌లతో పోలిస్తే ప్రజలు దంత్ కాంతిని ఉపయోగించడానికి ఇష్టపడతారు. దీనికి ప్రధాన కారణం ఇది పూర్తిగా ఆయుర్వేద, దేశీయమైనది. దాంత్ కాంతి టూత్‌పేస్ట్‌లో వేప, లవంగం, అకేసియా, పుదీనా వంటి సహజ పదార్థాలు చేర్చడం జరిగింది. ఇది దంతాల రక్షణకు, అందం రెండింటికీ ప్రభావవంతంగా ఉంటుంది. దంత్ కాంతి మంచి ప్రయోజనాల కారణంగా, దాని మార్కెట్ వాటా కూడా పెరుగుతోంది. ఇది 11% మార్కెట్ వాటాను కలిగి ఉంది. దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఇతర పెద్ద బ్రాండ్‌ల కంటే మెరుగ్గా రాణిస్తోంది. అందుకే దంత్ కాంతికి డిమాండ్ పెరుగుతోంది. 41% మంది వినియోగదారులు దంత్ కాంతిని దాని ఆయుర్వేద పదార్థాల కారణంగా ఉపయోగిస్తున్నారు. 89% మంది వినియోగదారులు పతంజలి పట్ల బ్రాండ్ విధేయతను కలిగి ఉన్నారు. బ్యాక్టీరియాతో పోరాడటానికి, బలమైన దంతాలను పొందడానికి ఇతర కంపెనీల టూత్‌పేస్ట్ కంటే దంత్ కాంతి మంచిది. అందుకే ప్రజలు దీనిని ఉపయోగిస్తున్నారు. 32% కస్టమర్లు తమ స్వంత అభీష్టానుసారం కొనుగోలు చేస్తున్నారు. అయితే 26% కొనుగోలు నిర్ణయం తల్లిదండ్రులచే ప్రభావితమవుతుంది. దంత్ కాంతి దంతాలపై ఎలాంటి దుష్ప్రభావాలను కలిగించదు. ఈ కారణంగా, ప్రజలలో దీని డిమాండ్ నిరంతరం పెరుగుతోంది

# హోమ్‌లోన్ తీసుకుంటున్నారా? అప్లయ్ చేసే ముందు ఈ జాగ్రత్తలు పాటించడం మస్ట్..!







ఇల్లు కొనడం అనేది భారతదేశంలోని మధ్య తరగతి ప్రజలకు ఓ చిరకాల కోరిక. ఏళ్లుగా పొదుపు చేసుకున్న డబ్బుతో పాటు హోమ్ లోన్స్ తీసుకుని మరీ సొంతింటి కలను నెరవేర్చుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్స్ చెల్లింపు అనేది దీర్ఘకాలికంగా ఉంటుంది. కాబట్టి వడ్డీ విషయంలో ఒక్క శాతం తగ్గినా పెద్ద మొత్తంలో లాభం పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? తెలుసుకుందాం. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు. మీకు రుణం మంజూరు చేయాలంటే బ్యాంకులు ముఖ్యంగా మీ సిబిల్ స్కోర్‌ను తనిఖీ చేస్తాయి. ఈ నేపథ్యంలో హోమ్ లోన్ తీసుకునే ముందుకు సిబిల్ వెబ్‌సైట్ లేదా ఏదైనా ఇతర అధికారికంగా ఆమోదించిన రేటింగ్ ఏజెన్సీ నుంచి మీ క్రెడిట్ హిస్టరీను డౌన్‌లోడ్ చేసుకోవాలి. మీ స్కోర్ మంచిగా ఉంటే తక్కువ వడ్డీకు రుణం పొందవచ్చు.

1 / 5

హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు క్రెడిట్ కార్డు బిల్లులు, ఈఎంఐలు లేదా ఇతర రుణాలు ఏవైనా బకాయిలు ఉంటే వాటిని వాటి గడువు తేదీలలోపు చెల్లించాలి. ఈ చెల్లింపులు మిస్ అయితే మీ క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

2 / 5

మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది. మీకు క్రెడిట్ కార్డులు ఉంటే మీ వినియోగ నిష్పత్తిని మీ క్రెడిట్ పరిమితిలో 50 శాతం కంటే తక్కువగా ఉంచడానికి ప్రయత్నించాలి. క్రెడిట్ కార్డు అధికంగా వినియోగిస్తే మీరు క్రెడిట్ స్కోర్ తీవ్రంగా ప్రభావితం అవుతుంది.

3 / 5


మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. మీ లోన్ రీ పేమెంట్ సామర్థ్యాన్ని నిర్ణయించడానికి బ్యాంకర్లు మీ స్థిర ఆదాయ నిష్పత్తి (ఎఫ్ఓఐఆర్)ని పరిశీలిస్తారు. మీకు కొనసాగుతున్న వ్యక్తిగత రుణాలు లేదా ఇతర ఈఎంఐలు ఉంటే దరఖాస్తు చేసుకునే ముందు వాటిని ముందస్తుగా చెల్లించి మూసివేయడానికి ప్రయత్నించాలి. ఇలా చేస్తే మీ లోన్ రీపేమెంట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది.

4 / 5

మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు. మీరు లోన్ తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నప్పుడు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను తరచూగా సందర్శిస్తూ ఉంటారు. అయితే మీరు వెళ్లిన ప్రతిసారీ వారు మీ క్రెడిట్ హిస్టరీ తీస్తారు. కాబట్టి మీరు బ్యాంకుల మధ్య వడ్డీ రేట్లను ఓ పది రోజుల్లో తెలుసుకుంటే మీ క్రెడిట్ హిస్టరీపై పెద్దగా ప్రభావం ఉండదు.

# రాత్రికి రాత్రే దుకాణం సర్దేసిన దుబాయ్ కంపెనీ.. పెట్టుబడిదారులకు కుచ్చుటోపీ..!

ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో ప్రజలు పెట్టుబడి వైపు ఆసక్తి చూపుతున్నారు. కొంత మంది బ్రోకరేజ్ సంస్థల ద్వారా స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడి పెడుతూ ఉంటారు. ఈ బ్రోకరేజ్ సంస్థలు వివిధ దేశాల నుంచి సేవలు అందిస్తూ ఉంటాయి. ఈ తరహా బ్రోకరేజ్ సంస్థ ఒకటి దుబాయ్‌లో దుకాణం ఎత్తేసింది. దీంతో పెట్టుబడిదారులు కోట్లాది రూపాయలు నష్టపోయారు. దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్న బ్రోకరేజ్ సంస్థ రాత్రికి రాత్రే దుకాణ సర్దేయడంతో పెట్టుబడిదారులు రోడ్డుపై పడ్డారు. దుబాయ్ బిజినెస్ బేలోని ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు క్యాపిటల్ గోల్డెన్ టవర్. ఈ టవర్‌లోని సూట్ 302 ఖాళీగా దర్శనమిస్తుంది. కొన్ని వారాల క్రితం ఈ సూట్ గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్లకు నిలయంగా ఉండేది. పెట్టుబడిదారులను నిండా ముంచుతూ ఇప్పుడూ ఆ సంస్థ మూసేసి నిర్వాహకులు పారిపోయారని పలు న్యూస్ ఐటమ్స్ ద్వారా కనిపిస్తుంది. గత నెల వరకు గల్ఫ్ ఫస్ట్ దుబాయ్ సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని క్యాపిటల్ గోల్డెన్ టవర్లోని సూట్లు 302, 305 లలో దాదాపు 40 మంది ఉద్యోగులతో కార్యకలాపాలు నిర్వహించే వారు. పెట్టుబడిదారులను కోల్డ్-కాలింగ్ చేయడంతో ఫారెక్స్ పెట్టుబడులను ప్రోత్సహించడం కోసం ఉద్యోగులు పని చేశారు. దుబాయ్‌లో మూతపడిని ఈ సంస్థలో కొందరు భారతీయులు కూడా పెట్టుబడిపెట్టినట్లు తెలుస్తుంది. మొహమ్మద్, ఫయాజ్ పోయల్ కేరళకు చెందిన ప్రవాసులు వీరు గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్యాంకర్స్ ద్వారా 75,000 డాలర్ల పెట్టుబడి పెట్టారు. అయితే కొన్ని రోజులుగా సంస్థ గురించి ఎలాంటి ఆచూకీ లేకపోవడంతో వారు సంస్థ ఆఫీస్‌కు వెళ్లి చూసి షాక్ అయ్యారు. ముఖ్యంగా ఈ సంస్థలోని ఉద్యోగులు పెట్టుబడిదారులకు ఫోన్ చేసి తక్కువ ప్రారంభ పెట్టుబడితో పెద్ద స్థాయిలో లాభాలు వస్తాయని పేర్కొని పెట్టుబడులు పెట్టాలని కోరుతున్నారు. మొదట్లో భారీ స్థాయిలో లాభాలు రావడంతో పెట్టుబడికి ముందుకు వచ్చారు. అలాగే మొదట్లో పెట్టుబడిదారులకు



నమ్మకం కలిగించేందుకు పెట్టుబడులపై వచ్చిన లాభాలు కూడా ఉపసంహరించుకునే అవకాశాన్నికూడా కల్పించింది. అయితే క్రమేపి పెట్టుబడులను ఉపసంహరించుకునేందుకు వీలు లేకుండా చేసి ప్రమాదకర ట్రేడ్స్‌లో పెట్టుబడి పెట్టేలా చేశారని వాపోతున్నారు. సిగ్మా-వన్ క్యాపిటల్ ద్వారా పెట్టుబడి పెట్టమని గల్ఫ్ ఫస్ట్ కమర్షియల్ బ్రోకర్స్ క్లయింట్లను ప్రోత్సహిస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఈ బ్రోకరేజ్ సంస్థ ద్వారా జీవితకాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టిన వారు పెద్ద సంఖ్యలో నష్టపోయారని చెబుతున్నారు. ఈ కంపెనీలో దాదాపు 50,000 డాలర్లు కోల్పోయిన మొహమ్మద్ అనే మరో పెట్టుబడిదారుడు మాట్లాడుతూ గల్ఫ్ ఫస్ట్, సిగ్మా-వన్ పేర్లను పరస్పరం మార్చుకుని, ఒకే కంపెనీలాగా ఉపయోగించారని చెప్పాడు. ఈ ఘటపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే సిగ్మా-వన్ క్యాపిటల్కు డీఎఫ్ఎస్ఏ లేదా ఎస్‌సీఏ అధికారం లేదని నిర్ధారించారు. మొత్తం మీద ఈ దుబాయ్ కంపెనీ చాలా దేశాల్లోని పెట్టుబడిదారులు నిండా ముంచినట్లు తెలుస్తుంది.

# రైతులకు గుడ్‌న్యూస్.. పీఎం కిసాన్ డబ్బులు మళ్లీ అప్పుడే.. ఈ లిస్టులో మీ పేరుందా?



దేశంలోని లక్షలాది మంది రైతులకు ఆర్థిక చేయూతను అందించే కేంద్ర ప్రభుత్వ పథకం, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏటా రూ. 6,000 చొప్పున మూడు విడతలుగా (ఒక్కొక్కటి రూ. 2,000) నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తారు. ఇప్పటికే 19 విడతలు విడుదల కాగా, ఇప్పుడు రైతులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 20వ విడత ఎప్పుడు విడుదల కానుంది? లబ్ధిదారులు తమ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. పీఎం కిసాన్ పథకం 2019 ఫిబ్రవరిలో ప్రారంభమై, దేశంలోని సన్నకారు, మధ్యతరహా రైతులకు ఆర్థికంగా మద్దతు ఇవ్వాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ పథకం ద్వారా మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల ఖాతాలకు నగదు బదిలీ జరుగుతుంది. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి రూ. 2,000 చొప్పున, ఏడాదికి మొత్తం రూ. 6,000 రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయి.

**20వ విడత ఎప్పుడు విడుదల అవుతుంది?**

పీఎం కిసాన్ పథకం కింద 19వ విడత నిధులు 2025 ఫిబ్రవరి 24న విడుదలయ్యాయి. ఈ పథకం ప్రకారం ప్రతి నాలుగు నెలలకోసారి నిధులు విడుదల అవుతాయి. ఈ లెక్కన, 20వ విడత నిధులు 2025 మే/జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే, ప్రభుత్వం అధికారికంగా తేదీని ప్రకటించాల్సి ఉంది. ఈసారి కూడా సుమారు 9.8 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**లబ్ధిదారులు తప్పనిసరిగా చేయాల్సినవి:**

పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరూ తప్పనిసరిగా తమ ఈ-కేవైసీని పూర్తి చేసుకోవాలి. ఆధార్ ఆధారిత ఈ-కేవైసీ పీఎం కిసాన్ పోర్టల్‌లో అందుబాటులో ఉంది. లేదా సమీపంలోని (కామన్ సర్వీస్ సెంటర్) ద్వారా బయోమెట్రిక్ ఆధారిత ఈ-కేవైసీని పూర్తి చేసుకోవచ్చు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ నంబర్ లింక్ అయి ఉందో లేదో తనిఖీ చేసుకోండి. మీ భూమి రికార్డులు సరిగ్గా ఉన్నాయో లేదో, అవి ధృవీకరించబడ్డాయో లేదో చూసుకోండి. ఈ ప్రక్రియలు పూర్తి చేయకపోతే మీకు 20వ విడత నిధులు రాకపోవచ్చు.

**మీ పేరును ఎలా తనిఖీ చేసుకోవాలి?**

మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవడానికి ఈ క్రింది దశలను అనుసరించండి:

ముందుగా, పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించండి.

హోమ్‌పేజీలో “ఫార్మర్స్ కార్నర్ విభాగానికి వెళ్లండి.

అక్కడ “బెనిఫిషియరీ లిస్ట్ లేదా “నో యువర్ స్టేటస్ ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

మీ రాష్ట్రం, జిల్లా, ఉప-జిల్లా, బ్లాక్ మరియు గ్రామాన్ని ఎంచుకోండి.

“గెట్ రిపోర్ట్ లేదా “గెట్ డేటా పై క్లిక్ చేయండి.

ఇప్పుడు మీ పేరు లబ్ధిదారుల జాబితాలో ఉందో లేదో తనిఖీ చేసుకోవచ్చు. ఏదైనా సందేహాలుంటే, పీఎం కిసాన్ హెల్ప్‌లైన్ నంబర్లు 155261 లేదా 011-24300606 కు కాల్ చేయవచ్చు ఈమెయిల్ చేయవచ్చు.

# గ్రామాల్లో తాగునీటి సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించాలి



**తుగ్గలి, ఆగస్టు 19 ( ప్రభ మనం న్యూస్):** పత్తికొండ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బీజేపీ పత్తికొండ నియోజకవర్గ నాయకుడు తుగ్గలి నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం తుగ్గలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి తాగునీటి సమస్యలపై తనకు నిరంతరం ఫోన్‌లు, సందేశాలు వస్తున్నాయని తెలిపారు. ప్రజలకు అత్యవసరమైన తాగునీరు అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామీణ కుటుంబానికి ఇంటి వద్దే తాగునీరు అందించాలనే లక్ష్యంతో ట్యాప్ కనెక్షన్లు కల్పిస్తోందని నవీన్ రెడ్డి తెలిపారు. అయితే ట్యాప్ కనెక్షన్లు ఇవ్వడం మాత్రమే కాకుండా వాటి ద్వారా నిరంతరం నీరు అందేలా చూడటమే పథకం అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో నీటి సరఫరా, పైపులైన్ల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో పలు గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామాల్లో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కోరారు. పత్తికొండ ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలోని డీఈఈ, మండల స్థాయిలో పనిచేస్తున్న ఏఈలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, మండల ప్రత్యేక అధికారులతో సమన్వయం చేసుకుని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు తాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి అనవసరంగా చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను అధికారులు తీవ్రంగా పరిగణించి వెంటనే స్పందించాలని నవీన్ రెడ్డి కోరారు.ఇకనైనా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి పత్తికొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ విషయాన్ని ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు కోరుతామని తెలిపారు. అవసరమైతే ప్రజలతో కలిసి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యంపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తుగ్గలి నవీన్ రెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీ మఠానికి 120 బస్తాల బియ్యం ప్యాకేట్లు విరాళం



**మంత్రాలయం ఆగస్టు 19,మనం న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠానికి బెంగళూరుకి చెందిన రాఘవేంద్ర స్వామి భక్తుడు అర్జున్ 26 కిలోల ఉన్న 120 బియ్యం బస్తా ప్యాకెట్లను బుధవారం విరాళంగా ఇచ్చారు. వాటిని మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు బియ్యం ప్యాకెట్లకు సంప్రోక్షణ చేసి స్వీకరించారు. అనంతరం బియ్యం దాత అర్జున్ ,స్నేహితులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. రాఘవేంద్ర స్వామి సప్తరాత్రోత్సవాలలో భక్తులకు అన్నదానానికి ఈ బియ్యం ప్యాకెట్లను ఉపయోగించాలని దాత అర్జున్ పీఠాధిపతిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున , బెంగళూరుకు చెందిన వేణుగోపాల్, సంగమేశ్ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై తహశీల్దార్ విచారణ




**మంత్రాలయం , ఆగస్టు 19, మనం న్యూస్ :-** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ (జగనన్న) కాలనీ పక్కన ఉన్న జరిగిన ఆక్రమణల పై తహసీల్దార్ కె రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించారని వచ్చిన ఫిర్యాదు మేరకు స్పందించిన ఆమె పోలీసు రెవెన్యూ సిబ్బందితో కలిసి ఆక్రమణలను పరిశీలించారు. అనంతరం జెసిబితో పాతిన బండలను పగలగొట్టించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే నెంబర్ 124/1,124/2,124/3, లోని 2.65 ఎకరాలు, సర్వే నెంబర్ 334 లో 9.63 ఎకరాలు గల భూమిలోని స్థలాలను కొందరు వ్యక్తులు కబ్జా చేశారని తెలిపారు. సుమారు 120 మంది బండలు పాతి ఆక్రమించారని పేర్కొన్నారు. పాతిన బండలను పగలగొట్టి హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అందులో రేకుల షెడ్డు వేసుకున్న 6 మందికి నోటిసులు ఇవ్వడం జరుగుతుందని ఆమె చెప్పారు. ఈ స్థలం ప్రభుత్వానికి చెందినదని బోర్డ్ పెట్టాలని ఆర్ ఐ జనార్దన్ రావు ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జనార్ధన్ రావు మండల సర్వేయర్ అశోక్ ,విఆర్ఓలు భీమన్నగౌడు, ఆనంద , నాగేష్ విలేజ్ సర్వేయర్ సురేష్ , హెడ్ కానిస్టేబుళ్లు లక్ష్మినారాయణ మల్లికార్జున స్వామి పోలీసు గోపి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

టీడీపీ నియోజకవర్గ బిసి సెల్ ప్రధానకార్యదర్శి చిన్నభీమ



**మంత్రాలయం ఆగస్టు 19,మనం న్యూస్ : -** మంత్రాలయం పట్టణంలో టీడీపీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని టీడీపీ నియోజకవర్గ బిసి సెల్ ప్రధానకార్యదర్శి గొబ్బుర్ చిన్నభీమ అన్నారు. బుధవారం మంత్రాలయం టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి చిన్నభీమ కు నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గా బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా తెదేపా నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి చిన్నభీమ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకునేందుకు సహాయ సహకారాలు అందించిన మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ మాధవరం రాఘవేంద్ర రెడ్డి , సోదరులు మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, మంచాల సొసైటీ ఛైర్మెన్ రామకృష్ణ రెడ్డి, యువ నాయకులు రాకేష్ రెడ్డి, రాజారెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రాలయం తెదేపా లో వర్గా విబేధాలకు తావు లేకుండా అందరికీ తో కలిసి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని , అన్నారు. నియోజకవర్గ బిసి సెల్ ప్రధానకార్యదర్శి సహకరించిన మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు నాయకులకు,కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపారు.

# టిడిపి ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన సీఎం కు ధన్యవాదాలు

తుగ్గలి టిడిపి మండల అధ్యక్షుడు ఆర్ తిరుపాల్ నాయుడు



**తుగ్గలి , ఆగస్టు 19,( ప్రభ మనం న్యూస్ );**-తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని , స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా అడుగులు వేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు బీసీలు ఎప్పటికీ రుణపడి ఉంటామని తుగ్గలి టిడిపి,మండల అధ్యక్షుడు ఆర్ తిరుపాల్ నాయుడు, పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన కేబినెట్ లో (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించి, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు అధిక ప్రాతినిధ్యం -- బలమైన స్థానిక ప్రజాస్వామ్యం” అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగడం అభినందనీయమని ఈ నిర్ణయం ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు.

మనం TELUGU DAILY
గురువారం 20-08-2026

# వామ్మో...దోమల బెడద భరించలేము...!!

## రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడి

## నిద్రలేక జాగరణ చేయాల్సిందే.

## పసి పిల్లలు, బాలింతలు నిదుర లేక అగచాట్లు...

## పట్టించుకోని ప్రభుత్వ అధికారులు





పెద్దకడుబూరు, ఆగస్టు,19,ప్రభ మనం: మండల పరిదిలోని ఆయా గ్రామాల్లో చీకటి పడితే చాలు విద్యుత్ అంతరాయం ఏర్పడి వామ్మో...దోమల బెడదల నుండి మేము భరించలేమంటూ ప్రజలు అస్తవ్యస్తలు పడుతున్నారు. అయితే మాత్రం గ్రామాల్లో మురికి కాలువలో డ్రైనేజీలు, పూడిక నిండిపోయి విషపురుగులు మరియు దోమల కాటుకు గురై అంటురోగాలకు బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్ ను మురికి కాలువలో చల్లడం లేనందున మరింత దోమలు ఎక్కువగా ఉన్నాయని ప్రజలు తెలిపారు. ఈ దోమలు కుట్టడం వల్ల పసిపిల్లలు, బాలింతలు నిద్ర లేక ప్రతిరోజు జాగరణ చేయాల్సిందేననీ అంటున్నారు. ప్రభుత్వ అధికారులు మాత్రం గ్రామాల్లో పేరుకు పోయిన చెత్త చెదారంతోపాటు డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తొలగించకపోవడంతో అలాగే సాయంత్రం గ్రామాల్లోపాగింగ్ చేయకపోవడంతో దోమలు విపరీతంగా ఉన్నాయన్నారు.అయితే ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన చిత్తచెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడర్ ని వేసి దోమలను అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులకు ఎంతైనాఉందని ప్రజలు అంటున్నారు. అయితే ఈ వార్తకు ప్రభుత్వ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి....

# జర్నలిస్టులకు రైల్వే రాయితీ విషయం ప్రధాని దృష్టికి తీసుకెళతా

- అమలయ్యేందుకు తప్పకుండా కృషి చేస్తా
- ఎంపీ బస్తిపాటి నాగరాజు
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎంపీకి వినతి పత్రం అందజేత




**కర్నూలు, ఆగస్టు 19 ప్రభ మనం:** కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టు రైల్వే రాయితీని పునరుద్ధరించాలని ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈఎన్.రాజు, రాష్ట్ర సమితి సభ్యుడు వైవీ కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి కోరారు. ఈ మేరకు కర్నూలు జిల్లా కేంద్రంలోని సమాచార శాఖ కార్యాలయ ఆవరణలో బుధవారం జరిగిన ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1959 నుంచి జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ ఛార్జీల 50 శాతం రాయితీ అప్పటి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తూ వచ్చిందన్నారు. 2010 లో జర్నలిస్టులతో పాటు వారి భార్య, పిల్లలకు కూడా రాయితీని వర్తింపజేశారన్నారు. అయితే కరోనా సమయం లో జర్నలిస్టుల తో పాటు అందరికి రాయితీలు రద్దు చేశారన్నారు. అయితే కరోనా తగ్గిన తర్వాత ఒక్క జర్నలిస్టు రాయితీ మాత్రం రద్దు నుంచి మినహాయింపునకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రధానితో చర్చించి రైల్వే రాయితీ తిరిగి కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ఎంపీ స్పందిస్తూ.. జర్నలిస్టుల రైల్వే రాయితీ సమస్యను ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళతానని, 20వ తేదీ సికింద్రాబాద్ లో కేంద్ర మంత్రులు, ఎంపీలతో కీలక సమావేశం ఉందని, ఈ విషయాన్ని అక్కడ ప్రస్తావించి న్యాయం చేకూరేలా ప్రయత్నం చేస్తానని హామిచ్చారు. జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు కూడా కూటమి చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిది

## ఎంపీ బస్తిపాటి నాగరాజు

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

## అందరికీ అండగా ఉంటానన్న ఎంపీ







**కర్నూలు, ఆగస్టు 19, ప్రభ మనం:** జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు అన్నారు. బుధవారం ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీపీజేఏ) జిల్లా అధ్యక్షుడు ఎన్ సుధాకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని మీడియా రూం ముందు ఏర్పాటు చేసిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు తో పాటు ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ గౌడ్, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఈ. ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణారెడ్డి, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శి శివ రాజ్ కుమార్, సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి పాల్గొన్నారు. ముందుగా ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ... జర్నలిజంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. జర్నలిస్టులు రాసే వార్తలకు ఫోటో ప్రాణం అన్నారు. ఒక్క ఫోటో వార్త మొత్తం చెప్పేస్తుందని, అంతేకాక



కోట్లాది మందిని కూడా కదిలిస్తుందని చెప్పారు. ప్రపంచం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా.. ఫోటో జర్నలిస్టులకు మాత్రం విలువ తగ్గదన్నారు. మంచి ఫోటోలు తీసే వారికి ఎప్పటికీ సమాజంలో, మీడియాలో ఆదరణ ఉంటుందన్నారు. పార్లమెంట్ సమావేశాలకు ముందు కూడా ప్రధాని ఫోటో జర్నలిస్టులకు మొదట ప్రాధాన్యం ఇస్తారని, వారు ఫోటోలు తీసుకొని వెళ్లిన తర్వాతే మిగతా కార్యక్రమాలు మొదలవుతాయన్నారు. కర్నూలు లో కూడా చాలా మంది సీనియర్ ఫోటో జర్నలిస్టులు రాయలసీమ దుర్భిక్షం, కరువు, కాటకాలపైన, వరదలు, సమస్యలు, ఇబ్బందులు, అవినీతి, అక్రమాల పైన ఎన్నో ఫోటోలు తీయడం జరిగిందన్నారు. ఎంతో మందికి ఉత్తమ జర్నలిస్టుగా అవకాశం లభించిందన్నారు. కనుక జర్నలిస్టులకు, ఫోటో జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానన్నారు. అలాగే రైల్వేలలో జర్నలిస్టులకు రాయితీ ఉండేదని, కరోనాలో అది రద్దు చేసినట్లు తన దృష్టికి తెచ్చారని, తప్పకుండా ప్రధాని దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని చెప్పారు. అనంతరం సీనియర్ ఫోటో గ్రాఫర్స్ ను ఎంపీ, డీడీ ఘనంగా సన్మానించారు. అలాగే ఫోటో జర్నలిస్టులు ఎంపీ, డీడీని, ఏపీయూడబ్ల్యూజే నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు చిన్న నాగేశ్వర రావు, బీ మల్లికార్జున, నాయకులు హరికృష్ణ, ఏపీ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ఎండీ రఫీ, ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# క్లస్టర్ ఇన్‌చార్జినే ఎమ్మెల్సీగా చేసిన ఘనత టీడీపీదే

## వడ్డెర, దళిత, సామాజిక వర్గ నేతలకు ఎమ్మెల్సీ పదవులు....!!

## పదవులు కేటాయించడంపై బొగ్గుల, తిక్కన్న కార్తికేయ హర్షం





**పెద్దకడుబూరు, ఆగస్ట్,19,ప్రభ మనం:** సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యత, గౌరవం కల్పిస్తున్న ఘనత తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని టీడీపీ నాయకులు బొగ్గుల కార్తికేయ అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రం, పెద్దెకడబూరు నందు ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బొగ్గుల కార్తికేయ మాట్లాడుతూ, టీడీపీ కోసం ఎన్నో ఏళ్లుగా అంకితభావంతో పనిచేస్తూ, క్లస్టర్ ఇన్‌చార్జిగా పార్టీ బలోపేతానికి కృషి చేసిన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన రమాదేవి గారిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం సామాన్య కార్యకర్తలకు దక్కిన గొప్ప గౌరవమని అన్నారు. "కార్యకర్తే పార్టీకి బలం.. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు" అనే అధినేత మాటలను కూటమి ప్రభుత్వం చేతల్లో చూపించిందనిఆయన తెలిపారు. పార్టీ అభివృద్ధి, విజయమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన రమాదేవికి ఎమ్మెల్సీ పదవి దక్కడం ద్వారా టీడీపీలో నిజాయితీగా, అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందనే నమ్మకం మరింత బలపడిందన్నారు. అలాగే, టీడీపీ సీనియర్ నేతగా ఎన్నో సంవత్సరాలుగా పార్టీకి నిస్వార్థ సేవలందిస్తూ, పార్టీ తరఫున ప్రజా సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపించిన దళిత నాయకుడు వర్ల రామయ్య గారిని ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం సామాజిక న్యాయానికి టీడీపీ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని వారు పేర్కొన్నారు. వడ్డెర, దళిత సామాజిక వర్గాలకు చెందిన నాయకులకు ఎమ్మెల్సీ పదవులు కల్పించడం ద్వారా సామాన్య కార్యకర్తలను సైతం ప్రజా ప్రతినిధులుగా తీర్చిదిద్దే రాజకీయ సంస్కృతి టీడీపీకే సొంతమని బొగ్గుల కార్తికేయ అన్నారు. ఇదే విధంగా ఒక ఎంపీటీసీ స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బస్తిపాటి నాగరాజును కర్నూలు పార్లమెంట్ సభ్యుడిగా గెలిపించి దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంట్‌లోకి పంపిన ఘనత కూడా టీడీపీకే దక్కుతుందని తెలిపారు. టీడీపీ అంటేనే బడుగు, బలహీన వర్గాల పార్టీ అని, విద్య, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాల్లో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ నిర్మాణం దిశగా టీడీపీ ముందుకు సాగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం మాటల్లో కాకుండా పదవులు, అవకాశాలు, ప్రాధాన్యతల రూపంలో ఆచరణలో చూపిస్తోందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అన్ని వర్గాలకు సముచిత గౌరవం, సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయం సాధించే దిశగా టీడీపీ మరింత ముందుకు సాగుతుందని బొగ్గుల కార్తికేయ తెలిపారు. కష్టపడే కార్యకర్తకు గుర్తింపు,బడుగు బలహీన వర్గాలకు గౌరవం,అన్ని వర్గాలకు సామాజిక న్యాయం... ఇదే తెలుగుదేశం పార్టీ విధానం అని ఆయన స్పష్టం చేశారు.

# తెదేపాలోనే బీసీలకు పెద్దపీట

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన సీఎం కు ధన్యవాదాలు

## మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి



**మంత్రాలయం , ఆగస్టు 19,మనం న్యూస్ ;** తెలుగుదేశం పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని , స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా అడుగులు వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు బీసీలు ఎప్పటికీ రుణపడి ఉంటామని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన కేబినెట్ లో (బీసీలకు) 34 శాతం రిజర్వేషన్లు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు.బీసీలకు రాజకీయంగా మరింత ప్రాతినిధ్యం కల్పించి, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు అధిక ప్రాతినిధ్యం -- బలమైన స్థానిక ప్రజాస్వామ్యం" అనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగడం అభినందనీయమని ఈ నిర్ణయం ద్వారా వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని ఆయన అన్నారు.

# 110వ బూత్‌లో కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలపై ఇంటింటి ప్రచారం

## మాజీ జెడ్పీటీసీ తుగ్గలి వరలక్ష్మి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**తుగ్గలి, ఆగస్టు 19 ( ప్రభ మనం న్యూస్):** తుగ్గలి మండల కేంద్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ 110వ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తుగ్గలి వరలక్ష్మి ప్రత్యేకంగా పాల్గొని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ లబ్ధి పొందేలా కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వల్ల వెంకటేష్, బెస్త కిట్టయ్య, ఎడవల్లి తిమ్మప్ప,హయత్ భాషా, చెరువు నెట్టేకల్,110వ బూత్ ఇన్‌చార్జి చిలకల శేఖర్, రామాంజనేయులు, మంగలి చిట్టి, ముక్కెళ్ల అరుణ్, మధు, లాలప్ప తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నేతల ప్రెస్‌కాన్ఫరెన్స్



**తుగ్గలి, ఆగస్టు 19 ( ప్రభ మనం న్యూస్):** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, జిల్లా మార్కెటింగ్ చైర్మన్ నాగేశ్వర యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పద్మలత రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు, వివిధ సంస్థల డైరెక్టర్లు, చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు. పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అంశాలపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Office adress....EDITED & PUBLISHED AND OWNED BY.EDITOR : V.LINGAMURTHY. PUBLISHED AT : VSAR PUBLICATION VSAR PUBLICATIONS91/4-31-3-1B, BALAJINAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518006CONTACT NO :9000367833.RNI,APTEL/26/A 3829,E-MAIL.ID prabhamanam@gmail.com